క్షేత్రస్థాయి సిబ్బందిపై నిర్లక్ష్యం తగదు


దేవరుప్పుల: కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న సోమయ్య


స్టేషన్‌ఘన్‌పూర్: సంఘీభావం తెలుపుతున్న వేణు


కొడకండ్ల: సమ్మెలో పాల్గొన్న కార్మికులు

దేవరుప్పుల: చాలీచాలని వేతనాలతో విస్తృత విధులు నిర్వర్తించే క్షేత్రస్థాయి పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి తగదని బీజేపీ రాష్ట్ర కార్యకవర్గ సభ్యుడు పెద్దగాని సోమయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ వద్ద కొనసాగుతున్న 27వ రోజు జీపీ కార్మికుల రిలేనిరహార దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత 27 రోజుల నుంచి జీపీ సిబ్బంది సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఒకపక్క భారత ప్రధాని నరేంద్ర మోదీ కార్మికులు చేసిన సేవలకు సూచికగా వారి కాళ్లు కడిగి ప్రోత్సహిస్తుంటే ఇక్కడ ఉన్న సీఎం కేసీఆర్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ మల్టీపర్పస్ విధానాన్ని సత్వరమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, మానుకోట జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన కుమార్,, జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెద్దగాని రాజు, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు , గొడిశాల సోమయ్య , కారుపోతుల శంకర్ పాల్గొన్నారు.


బచ్చన్నపేట: మాట్లాడుతున్న బేజాడి సిద్దులు

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించాలని నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు, 6వ వార్డు సభ్యుడు కొలిపాక వేణు కోరారు. జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపాన పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారంతో 27వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని వేణు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులకు తన వంతుగా రూ.2వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, 11వ పీఆర్‌సీలో నిర్ణయించిన కనీస వేతనం రూ.19వేలు అందించాలని కోరారు. నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు సతీష్, నరేష్, శంకర్, సమ్మెలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, కొడెపాక శ్రీను, కుంభం రాజు, చిరంజీవి, నాగరాజు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: జీపీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులు పాల్గొన్నారు.

27వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

కొడకండ్ల: ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి డిమాండ్లను పరిష్కరించాలని జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నూనెముంతల యాకన్న డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు 27వ రోజు సమ్మెను కొనసాగించారు. కార్యక్రమంలో నాగయ్య, శ్రీనివాస చారి, వెంకన్న, మంజ్యానాయక్ పాల్గొన్నారు.

దాడులు అమానుషం

స్టేషన్‌ఘన్‌పూర్: మణిపూర్‌లో ఆదివాసీలపై దాడులు అమానుషమని ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ నునావత్ సుమన్‌నాయక్ అన్నారు. డివిజన్ కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్‌లో అకారణంగా ఆదివాసీలపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు నిరసనగా ఈనెల 3న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, తెలంగాణలోని గిరిజనులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

'స్లాట్' పత్రాల అందజేత



జనగామ రూరల్: యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్ పత్రాలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. సందీప్, రాజ్‌కుమార్, లెనిన్, సతీష్, సాజిద్ పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయినేజీలకు మరమ్మతులు చేపట్టాలి

జనగామ రూరల్: భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, డ్రెయినేజీలకు మరమ్మతులు వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పోన్నాల లక్ష్మయ్య ఆదేవాల మేరకు ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు. నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, మల్లేష్, మహేందర్, ఎండీ మజీద్, కట్ట కృష్ణ , రవి, ఠాకూర్, శ్రీను, గోవింద్‌రెడ్డి, వేముల మల్లేష్ ఉన్నారు.

క్లుప్తంగా

కృష్ణమూర్తి జీవితం చిరస్మరణీయం

దేవరుప్పుల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని కొనఊపిరి వరకు రైతాంగ, పీడిత ప్రజానీకం సమస్యల పరిష్కారం కోసం పోరు సల్పిన కాసం కృష్ణమూర్తి జీవితం చిరస్మరణీయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, సీపీఎం పాలకుర్తి ఏరియా కార్యదర్శి సింగారపు రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నీర్మాలలో సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి 17 వర్ధంతి పురస్కరించుకొని ఆయన స్మారక స్థూపానికి ఘన నివాళులర్పించారు.

అభినందనలు

దేవరుప్పుల: దేశ రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించే సంకల్పంతో స్థాపించిన భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌ను సింగరాజుపల్లికి చెందిన సామాజిక నాయకుడు కొమ్ము సాయి ఆంధ్రప్రదేశ్ పుంగనూర్‌లో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు సాయం



చిల్పూరు: నష్కల్‌కు చెందిన ఫిలడెల్ఫియా గ్లోస్పెల్ సొసైటీ బాధ్యులు పాస్టర్ కిష్టఫర్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ప్రాజెక్ట్‌నగర్‌లో వరద బాధితులకు రూ. 50వేల విలువైన నిత్యావసర వస్తువులు, భోజన ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శిరీష –సురేష్, శాగంటి మణి–శృతి దంపతులతో పాటు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సీత్లా పండుగ



చిల్పూరు: మండలంలోని గార్లగడ్డతండాలో సీత్లా పడుగను మంగళవారం సర్పంచ్ తులసి ఆధ్వర్యంలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. యువతులు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు



జనగామ రూరల్: పట్టణంలోని శ్రీ వాసవీమాత కన్యకాపరమేశ్వరీ, శ్రీ నగేశ్వర, సీతారామచంద్రస్వామి ఆలయాల్లో అధిక శ్రావణమాసం పురస్కరించుకొని పూజారి యల్లంబట్ల ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్దఎత్తున పారాయణం, ప్రత్యేక అభిషేకాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ట్రస్ట్ చైర్మన్ పజ్జూరి గోపయ్య, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ప్రోగ్రాం నిర్వహణ ప్రతినిధులు తడకమల్ల నరసింహారావు, తడకమల్ల సుజాత, అయిత శ్రీనివాస్, పూజారులు పాల్గొన్నారు.

వైన్స్ ఎదుట యువకుల వీరంగం

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని వైన్స్ ఎదుట మంగళవారం యువకులు బీర్ బాటిళ్లు పగులగొట్టి వీరంగం సృష్టించారు. వైన్స్‌లో కావాల్సిన బ్రాండ్ బీర్లు లైట్‌వి, చల్లనివి లభించడం లేదని వారు కొనుగోలు చేసిన బీర్లను అదే షాపు ఎదుట పగులగొట్టారు. బెల్టుషాపుల్లో అన్ని రకాల బ్రాండ్ బీర్లు దొరుకుతున్నాయని వైన్స్‌లో ఎందుకు లభించడంలేదని నానా రభస చేశారు. దీంతో చాలా మంది వాహనదారులు, ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. ఎవరూ చెప్పినా వినకపోవడంతో పోలీసులు వచ్చి వారిని అక్కడిని నుంచి వెళ్లగొట్టారు.

పరామర్శ

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి సోదరుడు రవీందర్‌రెడ్డి కొడుకు దీపక్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయమైసమాచారమం అందుకున్న నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.

ఎస్సైని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ ఎస్సైగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌ను ఎంపీపీ రడపాక సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైకి శాలువా కప్పి సత్కరించారు.

కురుమ సంఘం అభివృద్ధికి కృషి


కడియంతో కురుమ సంఘం బాధ్యులు

చిల్పూరు: కురుమ సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషిచేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కురుమ సంఘం బాధ్యులు మంగళవారం సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీహరిని కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఇచ్చిన హామీలో భాగంగా కురుమ సంఘం కమ్యూనిటీ భవనానికి రూ. 10 లక్షలు మంజూరు చేసినట్లు బాధ్యులు తెలిపారు. అనిల్, వడి కుమార్, వెంకట్రాజం, దోకి రాజకొంరయ్య, రమేష్, విజయ్, లింగయ్య తదితరులు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు

మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంజూరు చేసినట్లు సంఘం బాధ్యులు తెలిపారు. ఎల్లమ్మ గుడి చైర్మన్ నారగోని రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల ప్రవీణ్, మండల అధ్యక్షుడు గనగోని రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. అలాగే చిల్పూరు సర్పంచ్ రాజ్‌కుమార్, కృష్ణాజీగూడెం ఎంపీటీసీ సాదం నర్సింహులు, కడియం సేన మండల నాయకులు జక్కుల రాజయ్యలు శ్రీహరిని కలిశారు. గన్నేరు వాగు సమీపం నుంచి పల్లె మీదుగా కృష్ణాజీగూడెం పరిధిలోని చక్రితండా వరకు బీటీ రోడ్డు వేయించాలని కోరగా కడియం సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

లయన్ ప్రమోద్‌కుమార్, కృష్ణజీవన్‌లకు అవార్డు



జనగామ రూరల్: 2022–23 సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించినందుకు లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, గవర్నర్ లైజన్ ఆఫీసర్ కృష్ణ జీవన్‌బజాజ్‌లు మల్టిపుల్ అవార్డును అందుకున్నారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఎండీ 320 ఆధ్వర్యంలో స్థానిక కేవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. క్లబ్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు వారికి అవార్డులు అందజేశారు. క్లబ్ బాధ్యులు కాసం అంజయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, సంజీవరెడ్డి, రాజమౌళి, ఉప్పలయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం


సామూహిక సత్యనారాయణ వ్రతంలో భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని శ్రీతిరుమలనాథ స్వామి దేవస్థానంలో టీటీడీ సౌజన్యంతో శ్రావణ పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకాగా అర్చకులు కలకోట శేషాచార్యులు, రామానుజచార్యులు వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా సత్యనారాయణస్వామి వ్రతాలను చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కలకోట రంగాచార్యులు, ఆర్గనైజర్ యాద శ్రీనివాస్, వాసవీక్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ తెల్లాకుల రామకృష్ణ, గన్ను నర్సింహులు, గోరిశెట్టి శ్రీనివాస్, కొలిపాక సతీష్, పాలకుర్తి సోమశేఖర్, సరాబు ఆంజనేయులు తదితర భక్తులు సతీసమేతంగా స్వామివారి వ్రతంలో పాల్గొన్నారు.

నిరాశ్రయులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి


మాట్లాడుతున్న సుగుణమ్మ

తరిగొప్పుల: మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన బాధితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఆర్థిక సాయం అందజేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ మండల అధ్యక్షుడు పాండ్యాల అంజయ్య అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగళంపల్లి జనార్దన్, మండల కార్యదర్శి గుంటి స్వామి, నీల కనకయ్య, పండుగ నిర్మల, బాష బోయిన రాములు, మొండయ్య, కర్ణాకర్, చింతల నర్సింహులు, ఉప్పలయ్య దయాకర్ పాల్గొన్నారు.

గీత కార్మికులపై సర్కార్ వివక్ష


మాట్లాడుతున్న రాజయ్యగౌడ్

రఘునాథపల్లి: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా వివక్ష చూపుతుందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు బాల్నె రాజయ్యగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంపూర్‌లో గీత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేతి వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయంలో గీత కార్మికులను విస్మరించడం దారుణమన్నారు. కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న గీత కార్మికులు కుటుంబాలు గడవక దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. ప్రతి గీత కార్మికుడికి రూ.లక్ష అందజేయాలని, ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, సేఫ్టీ మోకులు, భీమా, హెల్త్ పాలసీ, 560 జీఓ ప్రకారం సొసైటీలకు 5 నుంచి 10 ఎకరాల ప్రభుత్వ భూములు కెటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 జయంతిని పురస్కరించుకొని బుధవారం ఖిలాషాపూర్‌లో చేపట్టనున్న సామాజిక చైతన్య యాత్ర కరపత్రాలు, జెండాలు ఆవిష్కరించారు. యాత్రకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి కుర్ర రాజుగౌడ్, ఉపాధ్యక్షుడు మల్కపురం వేములయ్య, మల్కపురం కుమార్‌గౌడ్, కన్న యాదగిరి, చీకలి ప్రహ్లాద, మాటూరి పోశెట్టి, గుడాల మదారు, ప్రభాకర్, రాజు, గణేష్ , సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నియామకం


రఘునాథ్

చిల్పూరు: జాతీయ చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన న్యాలపోగుల రఘునాథ్‌ను నియమించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గజ్జెల దామోదర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


బచ్చన్నపేట: ఆర్థికసాయం అందజేస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్


దేవరుప్పుల: పెద్దమడూరులో నాయకులు

బచ్చన్నపేట: మండలంలోని కొన్నెలో ఇటీవల చెవుల సురేష్ మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ మంగళవారం పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే మండలంలోని సాల్వాపూర్‌లో మృతి చెందిన బండకింది బాలమణి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్‌లు వేముల వెంకట్‌గౌడ్, బండకింది కరుణాకర్, ఎంపీటీసీ గూడెపు లతశ్రీ, మల్ల నర్సవ్వ, లక్ష్మి పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

తరిగొప్పుల: అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మండలకేంద్రానికి చెందిన పుప్పాల అనూష అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్నారు. కాగా, కిరణ్‌గౌడ్ దృష్టికి బాధితురాలు తీసుకువెళ్లగా స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ కింద రూ.60,000 మంజూరు చేయించి చెక్కును మంగళవారం అందజేశారు. సర్పంచ్ దామెర ప్రభుదాస్, చిలువేరు లింగం, రాజు, జైపాల్, నవీన్ పాల్గొన్నారు.

పెద్దమడూరులో..

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరులో సంపంగి సత్తయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ సహకారంతో రూ.10 వేల ఆర్థికసాయం బీఆర్ఎస్ నాయకులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ, శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యులు బోరేం నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు గోడిశాల భిక్షపతి, మానుపాటి ఉపేందర్, చంద్రగిరి సంపత్, దూడల సోమయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించాలి



బచ్చన్నపేట: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఇంకుడుగుంతలను నిర్మించాలని ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కరుణాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని కట్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇంకుడుగుంత నిర్మాణానికి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో వర్షం కురిసనప్పుడు నీరు అంతా వృథాగా పోకుండా ఇంకుడు గుంతలోకి వెళ్తాయన్నారు. దీనితో భూగర్భ జలాలు పెరిగి ఎక్కడ బోరు వేసినా సమృద్ధిగా నీరు వస్తుందని తెలిపారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలని పలు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు మామిడాల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆచార్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడ్మిన్లదే బాధ్యత

పాలకుర్తి: సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా మెసేజ్‌లు పెడితే ఆ బాధ్యత గ్రూపు అడ్మిన్లదేనని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ తెలిపారు. మంగళవారం సీఐ మాట్లాడుతూ ఎదుటివారిని రెచ్చగొట్టే, కించపరిచే విధంగా మెసేజులు పెట్టకూడదని అన్నారు. సమయపాలన లేకుండా గ్రూపుల్లో మెసేజ్‌లు పెట్టి గ్రూపు సభ్యులను ఇబ్బంది పెట్టకూడదన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయకూడదని అన్నారు.

బాధ్యతల స్వీకరణ


ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐలు, ఎస్సైలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన ఏసీపీగా సుందరగిరి శ్రీనివాసరావు స్థానిక ఏసీపీ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఘన్‌పూర్ ఏసీపీగా పనిచేస్తున్న డి.రఘుచందర్ జగిత్యాల డీసీఆర్‌బీకి బదిలీ కాగా, వర్ధన్నపేట నుంచి శ్రీనివాసరావు స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఏసీపీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రత్యేక చొరవతో పనిచేస్తానన్నారు. అనంతరం ఏసీపీకి డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏసీపీని కలిసిన వారిలో స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు ఆలె రాఘవేందర్, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు నాగరాజు, రఘుపతి, వినయ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ! నా క్లయింటు **లకావత్ నర్సింహ నాయక్, తండ్రి: కీ.శే. బాలాజీ గారి** తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న వారి తల్లిగారుఅనగా, లకావత్ అమరాధ, భర్త: కీ.శే.బాలాజీ, దుబ్బతండ వాస్తవ్యులు. నా క్లయింటు గారికి వారి తాత గారు అయినటువంటి కీ.శే. నర్సింహ గారి స్వంత హక్కు కలిగి ఉన్నటువంటి జనగామ జిల్లా లోని దుబ్బతండ గ్రామ శివారులో గల సర్వే నెం. 155 (155/C/1....155/C/1/1/1) లో గల విస్తీర్ణం ఎ 5-11 గుంటల వ్యవసాయ భూమిని గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా వారి జీవిత కాలం లోనే ఇవ్వడం జరిగినది. అప్పటినుండి ఈ రోజు వరకు నా క్లయింటు అధీనములోనే ఉన్నది. ఇట్టి భూమిపై జనగామ జిల్లా, అడిషనల్ జూ. సివిల్ జడ్జి కోర్టులో దావా వేయడం జరిగింది. దావా నెం. O.S.No. 218 of 2022, I.A.No. 415 of 2022. ఇట్టి భూమికి సంబంధించిన **హద్దులు: తూర్పు:** ఎల్. మంగ్యా **పడమర:** ఎల్. కిషన్, **ఉత్తరం:** టి. చంపతి, **దక్షిణం:** జి. మంగిశ్య - కావున సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! పై పేర్కొన్నటువంటి దావాలో నా క్లయింట్ అయిన లకావత్ నర్సింహ నాయక్ తండ్రి: కీ.శే. బాలాజీ గారి తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న వారి తల్లి గారు అనగా, లకావత్ అమరాధ, భర్త: కీ.శే. బాలాజీ గారికి అనుకూలముగా, పై సర్వే నెంబరులో గల భూమి ఎ. 4-18 గుంటల భూమిపై హక్కు దారుగా మరియు నా క్లయింటు గారికే చెందునని తేది: 26-06-2023 సోమవారం రోజున గౌరవ న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగినది. కావున, ఇట్టి వ్యవసాయ భూమిపై క్రయ విక్రయాలు చేయరాదని, ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని తెలియపరచుచున్నాను. ఒకవేళ ప్రకటనను పరిగణలోకి తీసుకొనకుండా మాకు తెలియకుండా ఎవరైనా క్రయ విక్రయాలు, నిర్మాణాలు చేపట్టిన యెడల. మా క్లయింటు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని తెలియపరచడమైనది.

Sd/- CH. BHARATH KUMAR, M.Com., LL.B., MCJ
Advocate
H.No.17-8-46, Ursu Darga, Warangal-506002, T.S. Cell: 9440308252

సంక్షిప్త సమాచారం

నష్టపరిహారం చెల్లించాలి

తరిగొప్పుల: వర్షాలకు గ్రామాల్లో పెంకుటిళ్లు కూలిపోయాయని, పంట పొలాల్లో ఇసుక మేటలు చేరడంతో రైతులు నష్టపోయారని వారికి నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వ ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు.

బాధితులకు సాయం అందించాలి

దేవరుప్పుల: భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర సాయం అందించాలని టీపీసీసీ సభ్యుడు, డాక్టర్స్ సెల్ విభాగం జిల్లా చైర్మన్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మాదాపురంలో మృతి చెందిన మారసాని ఎల్లమ్మ, బెజుగం యాదగిరి, బొందుగల నాగయ్య, వర్రె పరుశరాములు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేసి మాట్లాడారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

పాలకుర్తి: భారీ వర్షాల కారణంగా నష్టపోయిన మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గం కన్వీనర్ చిక్కుడు రాములు కోరారు. మంగళవారం బమ్మెరలో మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొమురయ్య, సోమయ్య, అయోధ్య పాల్గొన్నారు.

6న మండల సర్వసభ్య సమావేశం

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 6న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని సూచించారు.

ఎంపీ బాపురావు దిష్టిబొమ్మ దహనం

చిల్పూరు: గిరిజనులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ సోయం బాపురావు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ మాలోత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాపురావు దిష్టిబొమ్మను గార్లగడ్డతండాలో మంగళవారం దహనం చేశారు. కార్యక్రమంలో నవీన్, బిక్కు, వినోద్, లాల్య, కాలురాం, సత్తమ్మతోపాటు తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటితో విద్యార్థుల ఇక్కట్లు

పాలకుర్తి: మండలంలోని గూడూరు ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలోకి నీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం నీటిలో నుంచే పాఠశాలకు వచ్చి వెళ్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని బీఎస్పీ నాయకుడు చెరుపెల్లి కుమార్ కోరారు.